ప్రజాశక్తి
గురువారం 17 ఏప్రిల్ 2025 5 అనంతపురం

నకిలీ ఖాతాలపై అప్రమత్తత అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సోషల్ మీడియాలో కలెక్టర్, ఇతర ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్‌లు సష్టించి.. నకిలీ అకౌంట్లు, ఫోన్ల ద్వారా డబ్బులు వసూలుకు గుర్తు తెలియని వ్యక్తులు పాల్పడుతున్నారని ఇలాంటి వారిపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. సహ ఉద్యోగులైనా, తెలిసినవారైనా నిర్ధారించుకోకుండా ఎలాంటి డబ్బులు పంపరాదన్నారు. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సష్టించి డబ్బులు అడుగుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. జిల్లాలో ఒక మున్సిపల్ కమిషనర్, ఒక తహశీల్దార్, ఇతర ఉన్నతాధికారుల నకిలీ అకౌంట్‌లను సోషల్ మీడియాలో సష్టించి డబ్బులు కావాలని అడిగారన్నారు. తెలిసినవారైనా, సహ ఉద్యోగులైన మెసేజ్‌లు వచ్చిన వెంటనే డబ్బులు పంపరాదని, వారితో ఫోన్లో మాట్లాడి నిర్ధారించుకోవాలని తెలియజేశారు. సోషల్ మీడియాలో నకిలీ అకౌంట్ల నుంచి మెసేజ్‌లు వస్తే వెంటనే పోలీసుల దష్టికి తీసుకువెళ్లాలన్నారు.

జగన్ పర్యటన సందర్భంగా హెలికాప్టర్ వద్ద గుమికూడిన వైసిపి శ్రేణులు(ఫైల్ ఫోటో)

చెన్నేకొత్తపల్లి పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరైన కో పైలెట్

'హెలికాప్టర్' విచారణ..!

- పైలెట్ గైర్హాజరు
- న్యాయవాదితో కలిసి కో పైలెట్ హాజరు
- మూడున్నర గంటలపాటు కొనసాగిన విచారణ
- వైఎస్.జగన్ పర్యటన వివాదంపై కొనసాగుతున్న విచారణ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈనెల 8వ తేదీన సత్యసాయి జిల్లా పాపిరెడ్డిపల్లి గ్రామానికి విచ్చేశారు. ఈ సమయంలో భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపించిందని వైసిపి ఆరోపణలు చేసింది. ప్రధానంగా హెలికాప్టర్ వద్ద సరైన భద్రతా ఏర్పాట్లు లేవని వైసిపి ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ రోజు హెలికాప్టర్ విషయంలో ఏ లోపాలు జరిగాయన్నది గుర్తించేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. హెలికాప్టర్ నడిపిన పైలెట్ అనిల్‌కుమార్, కో పైలెట్ శ్రేయన్ జైన్‌కు ఇదివరకే నోటీసులిచ్చారు. బుధవారం నాడు విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. ఈ నోటీసులు అందుకున్న పైలెట్ అనిల్‌కుమార్, కో పైలెట్ శ్రేయన్ జైన్ ఇద్దరిలో కో పైలెట్ ఒక్కరే హాజరయ్యారు. పైలెట్ అనిల్‌కుమార్ మాండేటరీ లీవులో ఉన్నందున హాజరు కానట్టు సమాచారం. కో పైలెట్ శ్రేయన్ జయన్ ఆయన తన న్యాయవాది రత్నదీప్ ముఖర్జీతో కలసి చెన్నేకొత్తపల్లి పోలీసు స్టేషన్‌లో జరిగిన విచారణకు బుధవారం ఉదయం 11 గంటలకు హాజరయ్యారు. ఆయన్ను రామగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్, డీఎస్పీ హేమంత్ కుమార్ సమక్షంలో విచారణ చేపట్టారు. సుమారు మూడున్నర గంటలపాటు విచారణ కొనసాగింది. ఈ విచారణలో వందకుపైగా ప్రశ్నలను కో పైలెట్‌కు అడిగినట్టు సమాచారం. హెలికాప్టర్‌ను ఎవరు బుక్ చేశారు.. మొదలుకుని ఎవరి అనుమతితో తిరుగు ప్రయాణమయ్యారన్న ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా తిరుగు ప్రయాణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎందుకు తీసుకెళ్లలేదని ప్రశ్నించినట్టు సమాచారం. హెలికాప్టర్‌లో ప్రయాణీకులు కూర్చోనే వైపు ఉన్న అద్దం పగలడంతో ఆయన్ను తీసుకెళ్లలేదని కో పైలెట్ చెప్పినట్టు తెలుస్తోంది. మరి హెలికాప్టర్ మరమ్మత్తుల్లేకుండా ఏ రకంగా వెళ్లిందని ప్రశ్నించినట్టు తెలుస్తోంది. అక్కడుంటే హెలికాప్టర్‌కు మరింత ప్రమాదం జరుగుతుందని భావించి పైలెట్ నిర్ణయం మేరకు తీసుకెళ్లినట్టు కో పైలెట్ సమాధానం చెప్పినట్టు సమాచారం. ఈ ప్రశ్నలకు కొంత వరకు పోలీసులు సంతృప్తి చెందినట్టు తెలుస్తోంది. పైలెట్‌కు మరోమారు నోటీసులు అందించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. అదే విధంగా హెలికాప్టర్ కంపెనీకే కాకుండా పర్యటన సందర్భంగా బుక్ చేసిన ట్రావెల్ ఏజెన్సీకి కూడా నోటీసులిచ్చేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.

కంపెనీలను భయపెట్టే ప్రయత్నమిది

ఉషశ్రీ చరణ్ శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు

వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజల్లోకి వస్తే వస్తున్న ఆదరణ చూసి టిడిపి భయపడుతోందని సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉష చరణ్ శ్రీ విమర్శించారు. అందుకే ఆయన ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకునే భాగంలోనే సంబంధంలేని హెలికాప్టర్ కంపెనీకి నోటీసులిచ్చారన్నారు. ఆ సంస్థను భయపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఇటువంటి వాటితో జగన్మోహన్‌రెడ్డి పట్ల ప్రజల్లోను ఉన్న ఆదరణను తుడిచిపెట్టలేరని ఆమె చెప్పారు.

సంక్లిష్టమైన అర్జీలకు పరిష్కారం చూపుదాం

గ్రామ సమస్యలపై వీఆర్వోలు,విలేజ్ సర్వేయర్లకు అవగాహన ఉండాలి - కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-గుంతకల్లు

రెవెన్యూ విభాగానికి సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న సంక్లిష్టమైన అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కసాపురం రోడ్ శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో గుంతకల్లు రెవెన్యూ డివిజన్‌కు సంబంధించిన జిల్లా అధికారులు, తహశీల్దార్లు, పిజిఆర్‌ఎస్ సిబ్బంది, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో పలు విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, సిసిఎల్‌ఎ ఆదేశాల మేరకు పీజీఆర్‌ఎస్ లక్ష్యాలను చేరుకోవాలంటే గ్రామస్థాయి అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్యలపై స్పష్టతతో పనిచేయాలనే ఉద్దేశంతో విఆర్‌ఒలు, విలేజ్ సర్వేయర్లనూ సమావేశానికి పిలిచామన్నారు. డివిజన్‌లో ప్రాధాన్యత ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. 22ఏ, డాటెడ్ ల్యాండ్స్‌పై ప్రతి శుక్రవారం సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ ప్రతిపాదనలు ఎప్పటికప్పుడు అందజేయాలని, రెవెన్యూ సంబంధిత సమస్యలను నిర్ణీత గడువులోపే పరిష్కరించాలన్నారు. డివిజన్‌లో ప్రతి మండలానికి తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దారులు ఉన్నారని, అభివద్ధి పనులు వేగవంతంగా, స్పష్టంగా జరగాలన్నారు. ఎన్‌హెచ్ హైవే, రైల్వే లైను, విద్యుత్తు ప్రాజెక్టులకు సంబంధించిన భూ సమస్యల పనులు వేగవంతంగా జరగాలన్నారు. పిజిఆర్‌ఎస్ సంబంధించి ప్రతి ఒక్క అర్జీకి సంబంధించి ఈ–ఆఫీస్ ఫైల్‌ను తయారుచేసి సంబంధిత అధికారులు, శాఖలకు పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ ఎ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, ఆర్డీవోలు శ్రీనివాసులు, వసంతబాబు, ఎస్‌డిసి ఆనంద్, సర్వే ఎడి రూప్ల నాయక్‌తో పాటు వివిధ జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న జి.ఓబులు

బీడీ కార్మికుల సంక్షేమ పట్టని ప్రభుత్వాలు

బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ జి.ఓబులు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

తాడిపత్రి ప్రాంతంలో వేలాదిమంది బీడీ కార్మికులు ఏళ్ల తరబడి జీవనం సాగిస్తున్నా వారి సంక్షేమంపై ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదనిబీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ జి.ఓబులు విమర్శించారు. బీడీ కార్మికులకు ఇళ్ల స్థలాలు, ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ తాడిపత్రి ప్రాంతంలో ఇప్పటికే బీడీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. రోజంతా కష్టపడి బీడీలు చుట్టినా కుటుంబం గడిచేందుకు సరిపడా కూలి రావడం లేదన్నారు. వీరికి ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం ఇప్పటికీ కాగితాలకే పరిమితం అయ్యిందన్నారు. పక్క రాష్ట్రాల్లో బీడీ కార్మికులకు పింఛన్, ఈఎస్‌ఐ, పిఎఫ్ లాంటి సదుపాయాలు ఉన్నాయన్నారు. మన రాష్ట్రంలో ఇలాంటివి అమలు చేయకపోవడం విచారకరం అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బీడీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు, ఇతర సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 40 రోజుల్లో ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించకుంటే ప్రభుత్వ స్థలాలలో బీడీ కార్మికుల ఇళ్ల స్థలాలు వేసుకుంటామని తెలియజేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జగన్మోహన్ రెడ్డి, నాయకులు రామాంజనేయులు, నరసింహారెడ్డి, కెవిపిఎస్ నాయకులు రామ్మోహన్, ఏపీ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బిబి రహీం, బసిరున్, రమీజా, ఆరిఫా, రసూల్ బీ, షఫియా ఏపీ బీడీ కార్మిక సంఘం తాడిపత్రి డివిజన్ కన్వీనర్ ఉమా గౌడ్, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం

విశ్రాంత ఆచార్యులు రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

నాటి సమాజాన్ని పట్టిపీడించిన మూఢ నమ్మకాల నిర్మూలనకు కషి చేసిన మొదటి గొప్ప సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు అని ఎస్‌కెయు విశ్రాంత ఆచార్యులు రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కందుకూరి వీరేశలింగం 177వ జయంతి సందర్భంగా జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్లో కందుకూరి వీరేశలింగం జీవితం–స్ఫూర్తి అనే అంశంపై సదస్సు నిర్వహించారు. జెవివి జిల్లా నాయకులు గాంగేనాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాచపాళెం మాట్లాడుతూ కొంత మంది మహానుభావులను గుర్తు చేసుకుంటే వారు చెప్పిన మాటలు గుర్తు కొస్తాయని, ఆ రకంగా వీరేశలింగం పంతులు చెప్పిన చిరిగిన చొక్కా అయినా వేసుకో ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్న మాట ఎప్పటికీ గుర్తుటుందన్నారు. సమాజంలో ఉన్న అసమానతలు తొలగాలంటే శాస్త్రీయ దక్పథం అలవర్చుకోవాలని అప్పుడే మనం అనుకున్న సమసమాజ నిర్మాణం జరుగుతుందని ఆయన అన్నట్లు తెలిపారు. సమతా జిల్లా కన్వీనర్ డాక్టర్ పి.ప్రసూన మాట్లాడుతూ వీరేశలింగం పంతులు గొప్ప మానవతావాది అన్నారు. చాందసవాదం నిర్మూలించబడాలంటే బాలికలు చదువుకోవాలని చెప్పడమే కాక దానిని ఆచరణలో పెట్టిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రేణుక, జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్, సీనియర్ నాయకులు రోగప్ప, నగర కమిటీ సభ్యులు రామిరెడ్డి, ముత్యాలు, ప్రసాద్ రెడ్డి, తిరుపాలు, ప్రసాద్, లక్ష్మీనారాయణ, షాజహాన్, మారెన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి

సబ్సిడీ వ్యవసాయ పరికరాలకు 869 దరఖాస్తులు

ప్రజాశక్తి -అనంతపురం

2024–2025 ఆర్థిక సంవత్సరానికి రాయితీ వ్యవసాయ పరికరాలు కోసం జిల్లాలో బుధవారం నాటికి 869 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ తెలిపారు. అనంతపురం జిల్లా రైతుల తక్కువ ఖర్చుతో అధిక ఫల సాయం పొందేందుకు వీలుగా రాయితీ పనిముట్లు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీ పనిముట్లు అందిస్తోందన్నారు. 1359 యూనిట్ల పరికరాలు అందించాలన్న లక్ష్యం నిర్ణయించగా బుధవారం నాటికి 869 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో వచ్చాయన్నారు. 544 మంది రైతులు రైతు వాటాగా ఆన్‌లైన్ ద్వారా డబ్బులు చెల్లించారన్నారు. ఇంకా 490 యూనిట్ల దరఖాస్తుకు అవకాశం ఉందని కావాల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

విత్తన విక్రయ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని విత్తన విక్రయ కేంద్రాలు, ఎరువులు, ఫర్టిలైజర్స్ దుకాణాలను బుధవారం గుంటూరు వ్యవసాయ కమిషనర్ కార్యాలయం ఎడిఎ రమణమూర్తి, ఏవో సుకుమార్, గుత్తి ఎడిఎ ఎం.వెంకటరాముడు, మండల వ్యవసాయ అధికారి ముస్తాక్ అహ్మద్‌తనిఖీ చేశారు. దుకాణాల్లోని విత్తనాలపై ఆరా తీశారు. పట్టణంలోని శ్రీబాలాజీ ఫర్టిలైజర్స్ దుకాణాన్ని సందర్శించి లైసెన్సులను పరిశీలించారు. పరీక్షల నిమిత్తం ఆరు రకాల పత్తి విత్తనాల నమూనాలను సేకరించారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని డీలర్లను ఆదేశించారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పారిశ్రామికవాడలో ఉన్న పవన్ ఆగ్రో ఏజెన్సీ విత్తన ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. విత్తనాలను త్వరితిగతిన ప్రాసెసింగ్ చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని యజమాని బయపరెడ్డి, సూపర్వైజర్ రంగనాయ కులును ఆదేశం తచారు. వారి వెంట జిల్లా వ్యవసాయ శాఖ సాంకేతిక సహాయకుడు రాకేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై విస్తృత ప్రచారం : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి అనంతపురం

జిల్లా వ్యాప్తంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై విస్తృత ప్రచారం చేయాలని డిఎం హెచ్‌ఒ ఈబి.దేవి ఆదేశించారు. నగరంలోని డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో బుధవారం డిఎంహెచ్‌ఒ అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ సినిమా థియేటర్లు, ఆకాశవాణి, రేడియోల ద్వారా ఈ చట్టంపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. తద్వారా ఆడపిల్లల విలువ ప్రజలకు తెలిపి జిల్లాలో లింగ నిష్పత్తి, ఆడపిల్లల పుట్టుకను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ ప్రదేశాలలో రెడ్స్ స్వచ్ఛంధ సంస్థ ద్వారా ఆడపిల్లల ప్రాముఖ్యతపై వాల్ రైటింగ్స్ రాయించాలన్నారు. పిహెచ్‌సిల పరిధిలో వైద్యాధికారులు, సిబ్బంది ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలిపేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవిశంకర్, చిన్నపిల్లల నిపుణులు డా. రవికుమార్, స్త్రీ వ్యాధి నిపుణులు డా. రేణుక, ప్యాథలజిస్ట్ డా. శ్రావణి, ఆర్‌డిటి సంస్థ డా. దుర్గేశ్, డిపిఆర్‌ఒ గురుస్వామి, రెడ్స్ సంస్థ భానూజా, ఐసిడిఎస్ ఉద్యోగి చంద్రకళ, డెమో త్యాగరాజు, గంగాధర్, వెంకటేష్, విజయ్, కిరణ్, లీగల్ అడ్వైజర్ ఆశారాణి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ బుక్‌లెట్ విడుదల

బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కార్మికులకు నష్టదాయకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి యథావిధిగా కార్మిక చట్టాలన్నింటినీ అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు టి.రామాంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో సోమలదొడ్డి ఐఎంఎల్ డిపో వద్ద కార్మిక చట్టాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ 20వ తేదీ దేశవ్యాప్తంగా జరిగే కార్మికసమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న చట్టాలన్నీ బ్రిటిష్ కాలం నుంచి కార్మికుల పోరాడి సాధించుకున్నవే అన్నారు. ప్రయివేటీకరణ కాంట్రాక్టీకరణ అతి తక్కువ జీతాలతో పని చేయడం పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం నేటికీ సతమతం అవుతోందని చెప్పారు. ఈ కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులతో బానిసల్లా పనులు చేయించుకునేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. కార్మికులకు గుదిబండలా తయారవుతున్న లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని మే 20వ తేదీ దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో యావత్ కార్మిక రంగమంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎల్ డిపో యూనియన్ రాష్ట్ర నాయకులు తిరుపాలు, డిపో మేస్త్రి నాగార్జున, మోహన్ రెడ్డి, మోహన్ బాబు, నల్లప్ప, పెద్దన్న, చెన్నారెడ్డి, పాల్గొన్నారు.

అంతర్‌జిల్లా బంగారు గొలుసు దొంగల ముఠా అరెస్టు

రూ. 32.40 లక్షల విలువజేసే 36 తులాల బంగారు నగలు స్వాధీనం

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

అంతర్ జిల్లాల చైన్ స్నాచర్లను అనంత పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ పి.జగదీష్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనంతపురం రాజీవ్ కాలనీకి చెందిన కె.పంపాచారి అలియాస్ నరేష్, రాయల్ నగర్‌కి చెందిన షేక్ షాకీర్, సుఖదేవనగర్‌కు చెందిన కంబం నాగార్జున అలియాస్ చిన్న, ప్రియాంక నగర్‌కు చెందిన షేక్ ఫజిల్ అహ్మద్ అలియాస్ షేక్ పజిజ్ అహ్మద్ ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో కె.పంపాచారి అలియాస్ నరేష్, షేక్ షాకీర్ ఇద్దరూ కార్పెంటర్లుగా పని చేస్తుండగా కంబం నాగార్జున అలియాస్ చిన్న, షేక్ ఫజిల్ అహ్మద్ అలియాస్ షేక్ పజిజ్ అహ్మద్ ఇద్దరూ డ్రైవర్లుగా పని చేస్తున్నారు. వీరు పేకాట, ఆన్లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడి అప్పులపాలయ్యారు. ఈ అప్పులు తీర్చేందుకు సులువుగా డబ్బు సంపాదించడం కోసం మహిళల బంగారు గొలుసులు దొంగలించడం మొదలు పెట్టారు. వీరంతా మూడు ముఠాలుగా ఏర్పడ్డారు. వీరంతా ఒకరికి తెలియకుండా మరొకర్ని గ్రూపులో చేర్చుకుని చైన్ స్నాచింగ్‌లు మొదలు పెట్టారు. ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని పలు ప్రాంతాల్లో ద్విచక్రవాహనాల్లో వెళ్లి దొంగతనాలకు పాల్పడ్డారు. చైన్‌స్నాచింగ్‌లపై అనంతపురం పోలీసులు నిఘా ఉంచారు. అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, అర్బన్ డిఎస్‌పి శ్రీనివాస రావ్‌ల పర్యవేక్షణలో సిఐలు శేఖర్, సాయినాథ్, ఇస్మాయిల్, జయపాల్ రెడ్డిలు వారి సిబ్బందితో బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు. పక్కా సమాచారంతో అనంతపురం సమీపంలోని రాచానపల్లి, రాయల్ నగర్, సుఖదేవనగర్‌లలో నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.32.40 లక్షల విలువ చేసే 36 తులాల బంగారు నగలు, 3 బైక్ లు స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను చూపుతున్న పోలీసులు

ఎపి ఎన్‌జిఒ కార్యాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సిఎం చంద్రబాబు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని ఎంపి అంబికా లక్ష్మినారాయణ తెలిపారు. నగరంలోని టవర్ క్లాక్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఎపి ఎన్‌జిఒ సంఘం జిల్లా కార్యాలయ భవనాన్ని బుధవారం ఎంపి అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. ఎంపి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు త్వరగా చేరడానికి ఉద్యోగులు అధికారులు, నాయకులకు మధ్య అనుసంధానంగా పని చేయాలన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. కాని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఎపి ఎన్‌జిఒ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కొత్త పిఆర్‌సి, డిఎలు ఇవ్వాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎపి ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటశివారెడ్డి, విద్యాసాగర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రమోహన్, ఉపాధ్యక్షులు వై.ప్రసాద్, జయమాధవ్, దస్తగిరిరెడ్డి, పెన్షన్ సంఘం పెద్దన్న, తాలూకాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

ఎన్జీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

కాలనీలో సమస్యలను పరిష్కరించండి : ఐద్వా

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండల కేంద్రంలోని ఇందిరమ్మ, పూసల కాలనీలో నెలకొన్న మౌలిక, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రత్యేక ఎఫ్‌పి షాప్ ఏర్పాటు చేయాలని, తాగునీరు, డ్రెయినేజీ కాలువలు, కల్వర్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో 350 కుటుంబాలు నివసిస్తున్నాయని చెప్పారు. వీరికి మౌలిక వసతులు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతోందని చెప్పారు. ఇందిరమ్మ కాలనీ నుంచి దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ దూరం వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సి ఉందన్నారు. ఇందిరమ్మ కాలనీ సమీపాన ఉన్న పూసల కాలనీలో దాదాపు 150 కుటుంబాల ప్రజల నివసిస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ కాలనీకి ప్రత్యేకంగా ఎఫ్‌పి షాపును మంజూరు చేసి రేషన్ కార్డుదారులకు న్యాయం చేయాలని కోరారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డ్రెయినేజీ కాలువలనూ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ పుణ్యవతి, ఎంపీడీవో సాల్మన్ రాజులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు అశ్విని, మండల కార్యదర్శి మునిజ, గౌరవాధ్యక్షురాలు ఓ.నాగమ్మ, అంకమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న ఐద్వా నాయకులు, కాలనీవాసులు

సేవా యజ్ఞంలో భాగస్వామినవుతా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-అనంతపురం

అంధ విద్యార్థులు, అనాథల కోసం చేస్తున్న సేవా యజ్ఞంలో భాగస్వామినవుతానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రంలో బెళుగుప్ప మండలంలోని తగ్గుపర్తి గ్రామానికి చెందిన దబ్బర రామకృష్ణ సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన రామకృష్ణ స్కిల్ సాఫ్ట్‌వేర్ ఫైనాన్స్ డైరెక్టర్‌గా కొనసాగడం అభినందనీయమన్నారు. కేంద్రం వ్యవస్థాపకులు రవికాంత్ రమణ సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కేంద్రాన్ని మరింత విస్తరించేందుకు కలెక్టర్‌తో మాట్లాడి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఇంటర్ పరీక్షల్లో 980 మార్కులు సాధించిన విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, వెంకట నారాయణ, పార్లపల్లి ధనంజయ నాయుడు, దబ్బర దామోదర్ నాయుడు, తిరుపతి నాయుడు, శ్రీనాథ్, తెలుగు యువత నగర అధ్యక్షుడు బొమ్మిసెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

వికాస కేంద్రం నిర్వాహకులు, అంధ విద్యార్థులతో ఎమ్మెల్యే దగ్గుపాటి

మరో 25 ఏళ్లు టిడిపిదే అధికారం

రాష్ట్రంలో మరో 25 ఏళ్లు టిడిపిదే అధికారం అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విశ్వాసం వ్యక్తం చేశారు. నగరంలోని అర్బన్ టిడిపి కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్-కార్యకర్తలు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ కాలనీల ప్రజలు అర్జీలు ఇచ్చారు. ఎక్కువగా హౌసింగ్, రెవెన్యూ సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. టిడ్కో ఇళ్లు కూడా అసలైన లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. డబుల్ రిజిస్ట్రేషన్లు, కబ్జాలపై ఫిర్యాదులు అందాయని, వీటిని కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కోనంకి గంగారామ్, సరిపూటి రమణ, కార్పొరేటర్ బాలాంజనేయులు, పొట్లూరి హరికృష్ణ, ఫిరోజ్ అహ్మద్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్.మూర్తి, గోపాల్‌గౌడ్, రాజారావు, సైఫుల్లా, స్వామిదాసు, కెవి.బాషా, మారుతినాయుడు, ఓంకార్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సికిందర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలపై సిఐటియు నిరసన

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ కార్మికులకు జీవో-36 ప్రకారం వేతనాలు అమలు చేయాలని కోరుతూ బుధవారం కమిషనర్ బాలస్వామికి మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ పారిశుధ్య విభాగంలో అదనంగా పనిచేస్తున్న కార్మికులకు ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి, క్వాటర్ లీవ్‌లు మంజూరు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. నగరం విస్తీర్ణం, జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. స్పందించిన కమిషనర్ నా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తానని, కాని వాటిని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ, అధ్యక్ష, కార్యదర్శులు స్వామి, తిరుమలేష్, నగర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, గురురాజా, శ్రీనివాసమూర్తి, కార్మికులు రామన్న, జయరాజ్ పాల్గొన్నారు.

తాడిపత్రి : ప్రభుత్వం ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసిన పక్షంలో మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సిఐటియు నాయకులు నరసింహ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఇంజినీరింగ్ కార్మికులకు జిఒ-36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, స్థానికంగా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

తాడిపత్రిలో నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు, మున్సిపల్ కార్మికులు

అనంతరం మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామాంజనేయులు, ఇంజినీరింగ్ సెక్షన్ అధ్యక్షులు జుబేర్, కార్యదర్శి శ్రీరాములు, ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, కోశాధికారి ప్రసాద్, మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

గుంతకల్లు : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కార్యదర్శి జగదీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి కమిషనర్ నయీమ్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఆప్కాస్, ప్రయివేట్ ఏజెన్సీలను రద్దు చేసి వాటి ఆధీనంలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులను పర్మినెంట్ చేసే వరకూ దశల వారీగా ఉద్యమం చేపడతామన్నారు. పట్టణంలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేనిచో సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రవి, దాసు, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నార్పల

వ్యవసాయం అభివృద్ధి, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. నార్పలలో బుధవారం నిర్వహించిన సూక్ష్మ సేద్య బిందు పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పరికరాలు పొందిన రైతులు వాటిని సమర్థంగా వినియోగించి ఆశించిన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎస్ఐలు సాగర్, గౌస్‌బాషా ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఎంపిడిఒ భాస్కర్, జిల్లా ఉద్యానఅధికారి ఫిరోజ్‌ఖాన్, తహశీల్దార్ అరుణకుమారి, ఎంఇఒలు కృష్ణయ్య, నారపరెడ్డి, ఈవోఆర్‌డి శైలజరాణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్ జనార్ధన్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్‌మూర్తి, ఎపిఎం తిప్పమ్మ, ఏవో చెన్నవీరస్వామి, ఉద్యాన అధికారి శైలజ, ఉపఉద్యాన అధికారి హరిచరణ్‌రెడ్డి, టిడిపి నాయకులు ఆకుల ప్రసాద్, ఆకుల విజయకుమార్, రామ్మోహన్ నాయుడు, జిసి.బాబు, ప్రతాప్ చౌదరి పాల్గొన్నారు.

రైతులకు సూక్ష్మ సేద్య బిందు పరికరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకి వినతుల వెల్లువ

నార్పలలో బస్టాండ్ సర్కిల్ ఏర్పాటు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్సీలకు ఇవ్వాలని, కొత్త బస్టాండ్ సర్కిల్ నుంచి నార్పల క్రాసింగ్ వరకూ రోడ్డు విస్తరణ చేపట్టాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని, రైతులకు పెట్టుబడి సాయం రూ. 20 వేలు ఇవ్వాలని కోరు తూ సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్, చాపల రామంజి, వ్యకాసం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, నారాయణప్ప, సూరి, శరత్ ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పించారు. అలాగే గ్రంథాలయానికి ప్రహరీ, మరుగుదొడ్డి నిర్మించాలని సామాజిక సేవా కార్యకర్త కెఎల్ఎం.ప్రసాద్ ఆధ్వర్యంలో పాఠకులు విన్నవించారు.

కందుకూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పెన్షనర్లు

కందుకూరి వీరేశలింగంకు నివాళి

గుత్తి : సంఘ సంస్కర్త, కవి, కందుకూరి వీరేశలింగం జయంతిని బుధవారం పట్టణంలో ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పెన్షనర్ల భవనంలో వీరేశలింగం చిత్రపటాన్ని ఉంచి ఉపాధ్యక్షురాలు స్వర్ణాంబ, అదనపు కార్యదర్శి జేన్నే కుల్లాయిబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్యదర్శి కె.రామ్మోహన్, సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి, నాయకులు చెన్నారెడ్డి, వెంకటేష్, నారాయణ శెట్టి, దేవదాస్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

రాయదుర్గం : పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న జామియా మహమ్మదీయ అరబిక్ కళాశాల వద్ద ముస్లిం మైనార్టీ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. మొదటి రోజు పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ముఫ్తీనూర్ మహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్ర మంలో ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైఫుల్లా, మహమ్మద్ గజాలి, మహమ్మద్ జుబేర్, అబ్దుల్‌కలాం, అబ్దుల్ ఖయ్యూం, యూనుస్, శర్మాస్, మహమ్మద్ రఫీక్, ముసబ్దిక్, అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అల్పాహారం ఏర్పాటు

పుట్లూరు : మండలంలోని కడవకల్లు గ్రామానికి చెందిన గోవర్ధన రాజు కూతురు లాలిత్య జన్మదినం సందర్భంగా బుధవారం తాడిపత్రి మండలంలోని రమణ మహర్షి అనాథాశ్రమంలో 120 మంది పిల్లలకు మిఠాయిలు, అల్పాహారం ఏర్పాటు చేశారు. అనాథ పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని కడవకల్లు గోవర్ధన్ రాజు తెలిపారు.

ముస్లిముల నిరసన ర్యాలీ

కళ్యాణదుర్గం రూరల్ : వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా బుధవారం పట్టణంలో ముస్లింలు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ స్థానిక వాల్మీకి సర్కిల్ నుంచి గాంధీ సర్కిల్, టీ సర్కిల్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకూ నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్‌డిఒ వసంతబాబుకు అందజేశారు. వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకునేంత వరకూ పోరాటం చేస్తామమని స్పష్టం చేశారు. ర్యాలీలో ఐదు మండలాల నుంచి వచ్చిన ముస్లింలు పాల్గొన్నారు. వారికి నిర్వాహకులు భోజన వసతి ఏర్పాటు చేశారు.

ఎంపిడిఒ కార్యాలయం తనిఖీ

పుట్లూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయాన్ని బుధవారం జెడ్పీ సిఇఒ రామచంద్రారెడ్డి సందర్శించి హాజరు పట్టిక, మూవ్‌మెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త నుంచి సంపద ఎలా తయారు చేస్తున్నారని ఆరా తీశారు. ఆయన వెంట ఎంపిడిఒ అలివేలమ్మ ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

రాయదుర్గం : పట్టణంలోని సత్యనారాయణ స్వామి గుడి వద్ద సిమెంటు రోడ్డు నిర్మాణానికి బుధవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోరాలు శిల్ప భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి, డీఈఈ రవిప్రకాష్, ఏఈలు ప్రతాప్, నరసింహులు, కౌన్సిలర్లు శివకుమార్, ప్రశాంతి, కో ఆప్షన్ సభ్యులు నజీర్, నాయకులు జ్యోతి, హనుమంతు, పురుషోత్తం, భారతి, శివ పాల్గొన్నారు.

బీఎస్పీలో ముసలం.. నాయకుల పరస్పర ఆరోపణలు..

ప్రజాశక్తి-రాయదుర్గం

బీఎస్పీ రాయదుర్గం శాఖలో ముసలం తలెత్తింది. ఇటీవలే జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కాసాని నాగరాజు బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉలగప్ప, రామాంజనేయులు, జానకిరాముడు అనే వ్యక్తులను కొంతకాలం క్రితమే పార్టీ నుంచి బహిష్కరించామని, అయితే వారు పార్టీ తరఫున కార్యక్రమాలు నిర్వహించినట్లు మీడియాలో కథనాలు రావడంతో దానికి తాము వివరణ ఇవ్వాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. వారు పార్టీలో ఉంటూ ఇతర పార్టీలకు అనుకూలంగా ప్రచారం చేశారని, గతంలో అవినీతికి పాల్పడ్డారని, అందువల్లనే పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు నియోజకవర్గం ఇన్‌ఛార్జి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. కాగా ఉలగప్ప, జానకిరాముడు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పార్టీ పేరు చెప్పుకొని ప్రజలకు మేలు చేస్తానని పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కాసాని నాగరాజుకు రాయదుర్గంలో ఏమి జరుగుతుందో, ఇక్కడ ఎవరు పార్టీ కోసం పని చేస్తున్నారో వాస్తవాలు తెలియవు అన్నారు. కనీసం పార్టీ తాలూకా అధ్యక్షులు, కార్యదర్శి పేర్లు కూడా తెలియవన్నారు. రాయదుర్గంలో జరుగుతున్న కార్యకలాపాలను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్తామని ఉలగప్ప, జానకిరాముడు స్పష్టం చేశారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని అరకటివేముల గ్రామంలో బుధవారం వ్యవసాయ అధికారిణి కాత్యాయిని ఆధ్వర్యంలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురంలోని భూసార పరీక్ష కేంద్రం ఏవో పి.శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మూడేళ్లకు ఓసారి భూసార పరీక్షలు చేయించాలని, ఫలితాల ఆధారంగా పంటలకు ఎరువులు వాడాలన్నారు. అలాగే పొలాల్లో గోతులు, మట్టి నమూనాలు ఎలా తీయాలో వివరించారు. అధిక మోతాదులో రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమి ఆరోగ్యం క్షీణిస్తుందని, మొక్కకు అందుబాటులో ఉండే పోషకాలు కూడా అందుబాటులో లేకుండా పోతాయని తెలిపారు. రైతులు తగిన మోతాదులోనే ఎరువులు వాడి అధిక దిగుబడి సాధించ వచ్చని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులు, వర్మీ కంపోస్ట్, తతదితర సేంద్రీయ ఎరువులు వాడటం వల్ల నేల సారవంతం పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ హరి, విహెచ్ఎ ఆదినారాయణ, విఎస్ఎ సర్ఫరాజ్, ఎంపిఇఒ సుధ, రైతులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఏవో, ఎఇఒ, ఉద్యోగులు

ఘనంగా తెలుగు నాటక రంగ స్థల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-పామిడి

పట్టణంలోని స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయంలో బుధవారం ఆ సమితి వ్యవ స్థాపక అధ్యక్షుడు ఎం.దేవరాజు ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ స్థల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు జ్ఞాపకార్థం ప్రభుత్వం ఆయన పుట్టినరోజును తెలుగు నాటక రంగస్థల దినోత్సవంగా ప్రకటించిందన్నారు. అనంతరం 40 ఏళ్లలో 1034 ప్రదర్శనలు ఇచ్చిన కళాకారుడు పుంజా కృష్ణారావు, సీనియర్ కళాకారుడు కొప్పులకొండ బెస్త ఓబులేష్‌లను సన్మానించారు. కార్యక్రమంలో దేవరాజు, రత్నరాజ్, బెస్త సుబ్రమణ్యం, నాగార్జున, నారాయణ, చెన్నప్ప, నారాయణరెడ్డి, చెన్నయ్య, చిదంబరయ్య, పార్థసారథిరెడ్డి పాల్గొన్నారు.

బెస్త ఓబులేసును సన్మానిస్తున్న దేవరాజు

'విద్యార్థులను మోసం చేస్తున్న ప్రభుత్వం'

ప్రజాశక్తి-గుంతకల్లు

కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా మోసం చేస్తోందని వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అలసత్వం కారణంగా పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజుల పేరుతో ఇబ్బందులు పెడుతున్నా ప్రభుత్వం, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించడం లేదని మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల కోసం విద్యార్థులను వేధించే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నక్క నారప్ప, పట్టణ నాయకులు మనిశాంత్, గణేష్, జయరెడ్డి, ఫయాజ్, పవన్, ప్రదీప్, విష్ణు, సాయియాదవ్ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి విద్యార్థి విభాగం నాయకులు

ప్రభుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్ట్ నియామకం

ప్రజాశక్తి-పామిడి

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ ప్రత్యేక చొరవతో ఉన్నతాధికారులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమాను నియమించారని వైద్యాధికారి డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని 30 పడకల ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గైనకాలజిస్ట్ లేక పోవడంతో మహిళలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేవి కాదన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, ఉన్నతాధికారులు స్పందించి గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమాను నియమించడం పట్టణ ప్రజలకు శుభ పరిణామం అన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమా మాట్లాడుతూ ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చే వారికి వైద్య సేవలు అందించడం గొప్ప భాగ్యంగా భావిస్తానన్నారు. ఆసుపత్రి కమిటీ సభ్యుడు రాజగోపాల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మహేష్, హెడ్ నర్స్ శివకుమారి, ఆసుపత్రి కమిటీ మెంబర్ లక్ష్మీదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'అనంతలక్ష్మి'లో రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-అనంతపురం

జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం నగర శివారులోని అనంతలక్ష్మీ ఇంజినీ రింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా ఎంవిఐ సునీల్‌కుమార్ హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు. పాదచారులు రోడ్డు నిబంధనలు పాటించాల న్నారు. చిన్న అలసత్వం జీవితాంతం నష్టాన్ని కలిగించవచ్చు అన్నారు. కావున అతి వేగంగా, మద్యం తాగి వాహనం నడపరాదన్నారు. అనంతరం రోడ్డు భద్రతపై విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.రామ్మూర్తి, అకడమిక్ డీన్ రాయుడు పెయ్యల, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు ఖలీల్‌బాషా, నవీన్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ మల్లికార్జున, విభాగాధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయసాయికుమార్‌కు అంబేద్కర్ జాతీయ పురస్కారం

ప్రజాశక్తి-అనంతపురం

అంబేద్కర్ జయంతి సందర్భంగా సహారా ఛారిటబుల్ ట్రస్ట్, ప్యారడైస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఇటీవల జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో సేవలందించిన వారికి ఇటీవల న్యూఢిల్లీలోని ఆంధ్రభవన్‌లో అంబేద్కర్ జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఆ అవార్డుకు అనంతపురం జిల్లాకు చెందిన సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయి కుమార్ ఎంపికయ్యారు. వ్యక్తిగత కారణాల వల్ల ఆయన ఢిల్లీ వెళ్లి అవార్డు అందుకోలేకపోవడంతో ట్రస్ట్ సభ్యులు కొరియర్ ద్వారా పంపారు. ఆ అవార్డును బుధవా రం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నుంచి విజయ సాయికుమార్ అందుకు న్నారు. ఎమ్మెల్యే సాయిట్రస్ట్ సేవలను కొనియాడా రు. అనంతరం విజయ సాయికుమర్‌ను శాలువా కప్పి పూలబొకే ఇచ్చి సన్మానించారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు కూడా జయసాయికుమార్‌ను అభినందించారు.

విజయసాయికుమార్‌కు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే

'క్షయ'పై భయం అవసరం లేదు

ప్రజాశక్తి-శింగనమల

క్షయ వ్యాధి పట్ల భయం అవసరం లేదని, ప్రభుత్వం అందించే ఉచిత మందుల ద్వారా నయం చేసుకోవచ్చని టిబి యూనిట్ వైద్యాధికారి, హార్ట్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ రోహినార్ అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా బుధవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ రోహినార్, తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి సంక్రమణ, చర్మపరీక్షలను ప్రారంభించారు. వీరికి వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా చికిత్స చేస్తామన్నారు. క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో ఈ పరీక్ష అమలయ్యేలా చూడాలని సిబ్బందిని ఆదేశిం చారు. ఈ విధమైన పరీక్షల ద్వారా ముందస్తుగా క్షయ వ్యాధిని గుర్తించి, ఉచిత మందుల ద్వారా నయం చేసుకోవచ్చని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ ఉమామహేశ్వరి, అశ్వర్థ నారాయణ, ఎస్‌టిఎల్ఎస్ నాగరాజు, హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి, ఎఎన్ఎం శైలజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు-నివారణ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ వసంత్‌నాయక్ మాట్లాడుతూ ఇళ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు, గోదాములు, కర్మాగారాల్లో అగ్ని ప్రమాదాలను ఎలా నివారించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ టి.శైలజారాణి, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కె.శ్రీధర్, డాక్టర్ రవిశంకర్, అధ్యాపకులు, వన్నూర్‌బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరవకొండ : అగ్ని ప్రమాదాలపై పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. గృహాలు, గడ్డివాముల్లో అగ్ని, ఎలక్ట్రిక్, గ్యాస్ ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రదర్శన పూర్వకంగా ప్రజలకు అవగాహన కల్పించారు.

'బిఎస్ఎన్ఎల్' సేవా శిబిరం

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద బుధవారం వినియోగదారుల సేవా శిబిరం నిర్వహించారు. అందులో 27 ఫిర్యాదులు అందగా 20 సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించినట్లు జూనియర్ టెలికాం ఆఫీసర్ గురురాజు తెలిపారు. మిగిలిన ఫిర్యాదులను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటు న్నట్లు జెటిఒ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ హరికృష్ణ, డిస్ట్రిబ్యూటర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం జనరల్ సెక్రటరీగా వెంకటరాముడు

ప్రజాశక్తి-పామిడి

అనంతపురం న్యాయవాదుల సంఘం జనరల్ సెక్రటరీగా సాకే వెంకటరాముడు మూడో సారి ఎన్నిక కావడం పట్ల బుధవారం ఆయనను ఎపి ఎరుకుల ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినట్లు ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాకే గోవిందు తెలిపారు. గోవిందు మాట్లాడుతూ వెంకటరాముడు ఎరుకల జాతి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ న్యాయవాదిగా మరిన్ని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుజ్జల ముత్యాలమ్మ, జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి, వెంకటరామయ్య, గుజ్జల మనోహర్, సుబ్బరాయుడు, డా. స్వామ్రాట్, కెబి.మధు, ఎస్ఎస్ బేగం, సీనియర్ అడ్వకేట్ పోతులయ్య, రంగనాయకులు, లక్ష్మీనారా యణ, చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణే ధ్యేయంగా పనిచేయాలి

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 64 గ్రామాల్లో ప్రతిరోజూ రాత్రిపూట ఫైలేరియా వ్యాధి రక్త పూతల సర్వే నిర్వహించాలని జిల్లా మలేరియా నివారణ అధికారి డి.ఓబులు ఆదేశించారు. నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం సబ్ యూనిట్ మలేరియా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఓబులు మాట్లాడుతూ వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ తరచూ గ్రామాల్లో ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 25వ తేదీ ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో సహాయ మలేరియా అధికారి కె.సత్యనారాయణ, మలేరియా సబ్ యూనిట్ అధికారులు మద్దయ్య, మునాఫ్, బత్తుల కోదండరామిరెడ్డి, తిరుపాల్, నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కౌట్ యూనిఫామ్ వితరణ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

కుందుర్పి మండలంలోని ఎనుములదొడ్డి గ్రామ ఉన్నత పాఠశాలలో బుధవారం కళ్యాణదుర్గం యూనియన్ బ్యాంకు ఉద్యోగి జి.లోకేష్ 20 మంది విద్యార్థులకు స్కౌట్ యూనిఫారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీనరసప్ప, జిల్లా స్కౌట్ కార్యదర్శి బి.బొమ్మయ్య, విజయ్, స్కౌట్ మాస్టర్ సాకే లక్ష్మన్న, లక్ష్మంపల్లి స్కౌట్ మాస్టర్ వీరభద్ర, శెట్టూరు మండల ఉపాధ్యాయుడు మంజునాథ్ యాదవ్, గైడ్ కెప్టెన్ పి.మాలతి, ఉపాధ్యాయులు సతీష్, లోకేష్ మిత్రులు చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కౌట్ యూనిఫామ్ పంపిణీ చేసిన బ్యాంకు ఉద్యోగి జి.లోకేష్

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాగులగుడ్డం వెంకటరమణ

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-శింగనమల

మండలంలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన రెండు కుటుంబాలకు బుధవారం వైసిపి నాయ కులు నాగులగుడ్డం వెంకటరమణ ఆర్థికసాయం అందజేశారు. నాలుగేళ్ల చిన్నారి శివలక్ష్మిపై వేడిగా ఉన్న వంట నూనె పడి గాయపడిన విషయం తెలుసుకున్న వెంకటరమణ వారి ఇంటికి వెళ్లి బాలిక వైద్య ఖర్చులకు రూ. 5 వేలు అందజేశారు. అవసరమైతే మరింత సాయం చేస్తానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. అలాగే కాలికి గాయాలైన కృష్ణారెడ్డిని పరామర్శించి వైద్య ఖర్చుల కోసం రూ. 5వేల అందజేశారు. వారికి భవిష్యత్తులో కూడా ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో శివరామ కృష్ణ, పవన్, సతీష్, మునీంద్ర, నాగరాజు, వన్నూరప్ప, నాగముని, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రం సందర్శన

యాడికి : మండలంలోని రాయలచెరువు గ్రామ పంచాయతీలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని బుధవారం గుంతకల్లు డివిజినల్ డెవలప్మెంట్ అధికారి విజయలక్ష్మి సందర్శించారు. కేంద్రం ఆవరణలో నాటిన పూలమొక్కలు సంపద తయారీ కేంద్రానికి వన్నె తెచ్చాయని మెచ్చుకొన్నారు. ప్రధానంగా వృథా ప్లాస్టిక్ డబ్బాల్లో నాటిన మొక్కలు ఎంతో అందాన్ని ఇస్తున్నాయన్నారు. అనంతరం సంపద తయారీ కేంద్రంలో తయారు చేస్తున్న ఎరువుల వాడకాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వీరాజు, పంచాయతీ కార్యదర్శి అరుణ్, తదితరులు ఉన్నారు.

రేపు ముస్లిముల శాంతి ర్యాలీ

నార్పల : నార్పలలో శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థన అనంతరం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును కేంద్ర ప్రభు త్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ జామియా మసీదు నుంచి విద్యుత్ సబ్ స్టేషన్ వరకూ శాంతి యుత ర్యాలీ చేపట్టనున్నట్లు ముతవల్లి ఇక్బాల్‌బాషా తెలిపారు. ఆ ర్యాలీకి అనుమతి ఇవ్వాలని కోరు తూ బుధవారం సిఐ కౌలుట్లయ్య, ఎస్ఐ సాగర్‌ను కలిసి ముస్లింలు అనుమతి కోరారు. సిఐ మాట్లా డుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయకుండా శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుకోవాలని సూచించారు. అనుమతి కోరిన వారిలో ముతవల్లితో పాటు అమీర్‌బాషా, జక్రియ, నౌషాద్ ఉన్నారు.

ఎద్దుల బండి, ఆర్టీసీ బస్సు ఢీ

యల్లనూరు : మండలంలోని తిమ్మంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద బుధవారం తెల్లవారు జామున ఎద్దుల బండిని ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎద్దుల బండి దెబ్బతింది. పులివెందుల డిపోకు చెందిన బుధవారం తెల్లవారు జామున 5:30గంటలకు తిమ్మంపల్లి నుండి పులివెందులకు వెళ్తోంది. ఇదే సమయంలో తిమ్మంపల్లి గ్రామానికి చెందిన రైతు నరసింహారెడ్డి పొలం పనుల నిమిత్తం ఎద్దుల బండిలో వెళ్తుండగా విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో బండి దెబ్బతినగా ఎద్దులకు స్వల్ప గాయాలయ్యాయి.

ఇద్దరి మధ్య ఘర్షణ

యల్లనూరు : మండలంలోని బొప్పేపల్లి గ్రామం పొలం విషయంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ చోటు చేసుకుని దాడులు చేసుకున్నారు. గ్రామానికి చెందిన పీరా సాహెబ్, మహబూబ్ బాషా ఇద్దరూ అన్నదమ్ములు, వీరిద్దరి మధ్య గత రెండు సంవత్సరాల నుంచి పొలం సమస్య ఉంది. పొలంలో బోరు వేసుకుని సాగు చేసుకొనే క్రమంలో ఇద్దరి మధ్య వివాదం నడుస్తోంది. వీరిలో పీరాసాహెబ్ గ్రామ పీర్ల చావిడి బాగోగులు చూస్తుండేవాడు. ప్రస్తుత సంవత్సరం పీర్ల చావిడి బాగోగులు మహబూబ్ బాషా తాను చూసుకుంటానని చావిడి తాళం కోసం అడిగాడు. దీంతో ఇద్దరి మధ్య మాటమాట పెరిగి ఘర్షణ పడ్డారు. ఇద్దరి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.